RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 | సంచిక : 45 | శనివారం 23. 5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## నిమ్స్ రికార్డు

### 2000 కిడ్నీ మార్పిడులు పూర్తి!



- దేశంలోనే సరికొత్త మైలురాయిని అధిగమించిన ప్రభుత్వ ఆసుపత్రి
- ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా అత్యాధునిక సేవలు
- వైద్య బృందానికి మంత్రి అభినందనలు




దేశంలోనే 2 వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి నిమ్స్ ఆసుపత్రి అరుదైన రికార్డు సృష్టించిందని సంస్థ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల వైద్యుల అద్భుత పనితీరుతోనే ఈ మైలురాయిని అధిగమించామని కొనియాడారు. 2

## నిమ్స్ వైద్యులకు సీఎం రేవంత్ అభినందనలు!



- గౌరవప్రద జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత
- వివిధ విభాగాలకు రూ. 22 వేల నుండి రూ. 36 వేల వరకు ఇవ్వాలి
- బండారు దత్తాత్రేయ

2

## కనీస వేతనాల పేరుతో కార్మికులను మోసం చేయొద్దు!




# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం!

### దేశ సగటును మించి 10.7 శాతంతో తెలంగాణ వృద్ధి

రాబోయే కాలంలో తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య సంకల్పమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. దేశ సగటును మించి రాష్ట్రం 10.7 శాతం వృద్ధి రేటుతో దూసుకుపోతోందని, మహిళా సాధికారత కోసం వడ్డీ లేని రుణాల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ పునరుజ్జీవనానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

ఉద్యమ కెరటం, హైదరాబాద్: రాబోయే కాలంలో తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం ప్రజాభవన్‌లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఉన్నతాధికారులు దాన కిశోర్, సందీప్ కుమార్ సుల్తానియా, గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది పాల్గొన్నారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2 శాతంగా ఉంటే, తెలంగాణ 10.7 శాతం వృద్ధి రేటుతో దూసుకుపోతోందని

- మహిళా సంఘాల వడ్డీ లేని రుణాలు 10 లక్షలకు పెంపు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు.. భవిష్యత్ పెట్టుబడులు..
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్

### ఏసీబీ సోదాల్లో భారీగా ఆస్తుల గుర్తింపు



2

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూఎల్‌సీ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్‌ను అవినీతి నిరోధకశాఖ శుక్రవారం అరెస్ట్ చేసింది.




2

## డిజిటల్ రంగంలో తెలంగాణే రోల్ మోడల్!

### పౌర సేవలను ప్రజల ముంగిటకే చేర్చేలా రోడ్‌మ్యాప్

- ఫైనాన్స్ సమ్మిట్‌లో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

## పంట రుణాలను విస్తరించాలి!

- ఆహార శుద్ధి, గిడ్డంగులు, డైరీ రంగానికి దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాలి
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బ్యాంకులు భాగస్వాములు కావాలి
- 49వ ఎస్ఎల్‌బీసీ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2






3

## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా

- విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా
- విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక

## రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందేదెప్పుడు?

- ఒకే కుటుంబం పదేపదే కోటా అనుభవిస్తే ఎలా?
- ఐఏఎస్ పిల్లలకూ రిజర్వేషన్లు అవసరమా?
- క్రీమీలేయర్ మినహాయింపులపై సుప్రీంకోర్టు
- కేంద్ర ప్రభుత్వానికి న్యాయస్థానం నోటీసులు







## సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపివేత

కాక్రోచ్ జనతా పార్టీ విదేశీ శక్తుల కుట్ర?

దర్యాప్తు చేస్తున్న ఇంటెలిజెన్స్ వర్గాలు

## ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

- బీఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు
- ఫార్మా సిటీని మళ్లీ పునరుద్ధరిస్తాం
- మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరిక





# కనీస వేతనాల పేరుతో కార్మికులను మోసం చేయొద్దు!

- గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత
- వివిధ విభాగాలకు 22 వేల నుండి 36 వేల వరకు ఇవ్వాలి
- కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ డిమాండ్

**హైదరాబాద్, మే 22 :** కనీస వేతనాల పేరిట కార్మికులను మోసం చేయొద్దని, వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కేంద్ర కార్మిక శాఖ మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. గత 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల అంశాన్ని ప్రభుత్వం తూతూమంత్రంగా పరిష్కరించి కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం పెంచిన వేతనాలు గుడ్డిలో మెల్ల అన్నట్లుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఇంటి అద్దెలు, రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు కార్మికుల జీవన అవసరాలకు సరిపోవడం లేదని దత్తాత్రేయ అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతున్న వేళ నైపుణ్యం లేని, పాక్షిక నైపుణ్యం ఉన్న, నైపుణ్యం కలిగిన, ఉన్నత నైపుణ్యం ఉన్న కార్మికులకు తగిన స్థాయిలో వేతనాలు నిర్ణయించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు పెరుగుతున్నప్పుడు కార్మికుల ఆదాయం కూడా పెరగాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు ఒక కోటి 20 లక్షల మంది కార్మికులు కనీస వేతనాల పెంపు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వేతనం అనేది వరం కాదని, అది కార్మికుడి హక్కని దత్తాత్రేయ స్పష్టం చేశారు. కార్మికుడి చెమటతోనే పరిశ్రమలు, నిర్మాణ రంగం, నగరాల అభివృద్ధి సాధ్యమవుతోందని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే కేవలం భారీ భవనాలు, పెట్టుబడులు మాత్రమే కాదని, కార్మికుని కుటుంబం సమాజంలో గౌరవంగా జీవించే పరిస్థితి రావడమే నిజమైన అభివృద్ధి అని ఆయన అభిప్రాయపడ్డారు. నైపుణ్యం లేని కార్మికులకు కనీస వేతనంగా రూ. 22 వేలు, పాక్షిక నైపుణ్యం ఉన్న వారికి రూ. 27 వేలు ఇవ్వాలని దత్తాత్రేయ డిమాండ్ చేశారు. అలాగే నైపుణ్యం కలిగిన వారికి రూ. 31 వేలు, ఉన్నత నైపుణ్యం ఉన్న కార్మికులకు రూ. 36 వేల వరకు వేతనాలు నిర్ణయించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అసంఘటిత రంగ కార్మికుల హక్కులను ప్రభుత్వం కాపాడాలని, కార్మికుల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# డిప్యూటీ కలెక్టర్ అరెస్ట్

**ఏసిబి సోదాల్లో భారీగా ఆస్తుల గుర్తింపు**



**హైదరాబాద్, మే 22:** మేడ్చల్ మల్కాజిగిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. బంధువులు, స్నేహితులు, బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వంశీమోహన్‌కు సంబంధించిన భారీ ఆస్తులను గుర్తించారు. తనిఖీల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ. 1.12 కోట్ల విలువగల 3 ఇళ్లను వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో.. ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద 2 ఎకరాల్లో ఫాంహౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్.. భారీగా ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాలు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. భూములను తన మామ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి.. ఆ తర్వాత రియల్టర్‌కు ధారాదత్తం చేసినట్టు అధికారులు గుర్తించారు. ఓ రియల్టర్ నుంచి 10ప్లాట్లు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్టు ఏసీబీ గుర్తించింది.

# అర్చక తండ్రీ కుమారుల ఆత్మహత్య

**జనగామ, మే 22:** జనగామ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అర్చకులుగా పనిచేస్తున్న తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నారు. గణపురం మండలం బండగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహించే వరయోరు లక్ష్మీనరసింహాచార్యులు, ఆయన కుమారుడు పవన్‌కుమార్ ఆచార్యులు బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆలయ కోనేరులో పడి మృతిచెందినట్లు చెప్పారు. లక్ష్మీనరసింహాచార్యుల భార్య శ్రీదేవి నెల క్రితం అనారోగ్యంతో చనిపోవడం, ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలతో తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వడదెబ్బతో నలుగురు మృతి

**వరంగల్, మే 22:** తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59), చిట్యాల మండలం చల్లగరిగేకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం!




డిప్యూటీ సీఎం వెల్లడించారు. దేశ సగటు తలసరి ఆదాయం రూ. 2.1 లక్షలు కాగా, తెలంగాణ తలసరి ఆదాయం రూ. 4.18 లక్షలతో అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్రంలో బ్యాంకుల డిపాజిట్లు రూ. 9.43 లక్షల కోట్లకు, అడ్వాన్సులు రూ. 12.34 లక్షల కోట్లకు చేరడం విశేషమన్నారు. క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి 130.78శాతంగా ఉందన్నారు. రూ. 1,65,297 కోట్లకి రూ. 1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు(101.88 శాతం) పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు, పాడి రైతులకు, మత్స్యకారులకు బ్యాంకులు అందిస్తున్న మద్దతును అభినందించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాల పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని మురికివాడల యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేక దృష్టి సారించి రుణాలివ్వాలన్నారు. విద్యార్థులకు ఇచ్చే విద్యా రుణాలు యువతపై పెట్టే భవిష్యత్ పెట్టుబడులని, బ్యాంకులు సానుకూలంగా స్పందించాలని కోరారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలతో పాటు మహిళా, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీ పెంచాలన్నారు. వేగంగా జరుగుతున్న పట్టణీకరణ వల్ల సేవలకు అధిక అవకాశాలు ఉంటాయన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. బ్యాంకులు కేవలం ఆర్థిక లావాదేవీలకే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా మారాలన్నారు. మూసీ నది పునరుజ్జీవనం, సిటీ, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణాలను వేగంగా పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో త్వరలోనే ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ రంగాలలో ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువచ్చి జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తామని వెల్లడించారు.

# నిమ్స్ అరుదైన రికార్డు

- 2000 కిడ్నీ మార్పిడులు పూర్తి!
- దేశంలోనే సరికొత్త మైలురాయి
- ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అత్యాధునిక సేవలు



**హైదరాబాద్, మే 22:** దేశంలోనే 2 వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన తొలి ప్రభుత్వ ఆసుపత్రిగా నిమ్స్ అరుదైన మైలురాయిని చేరుకుంటూ సరికొత్త రికార్డు సృష్టించిందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల వైద్యులు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. 1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ మార్పిడి జరగ్గా.. ఇప్పుడు 2000వ మైలురాయిని విజయవంతంగా అందుకున్నట్లు తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సహకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు 2000 మంది కిడ్నీ రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదించిన నిమ్స్.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందారని బీరప్ప వెల్లడించారు. ఆపరేషన్‌తో పాటు అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ప్రభుత్వమే ఉచితంగా అందిస్తోందని పేర్కొన్నారు. యూరాలజీ విభాగం హెడ్ డాక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో ఈ ఘనత సాధ్యమైందని డైరెక్టర్ కొనియాడారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారులలో ట్రాన్స్‌ప్లాంట్లు, రీ-ట్రాన్స్‌ప్లాంట్లు వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను తమ టీమ్ విజయవంతంగా నిర్వహించిందన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తొలి రోబోటిక్ కిడ్నీ మార్పిడి కూడా నిమ్స్‌లోనే జరగడం విశేషమన్నారు. నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్యం అందించగల సామర్థ్యం తెలంగాణకు ఉందని నిమ్స్ నిరూపించిందన్నారు. పేదలకు ఉచితంగా ఖరీదైన సేవలు అందించేందుకు గాంధీ ఆసుపత్రిలో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిలోనూ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు, రాష్ట్రవ్యాప్తంగా ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లను అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

# నిమ్స్ వైద్యులకు సీఎం రేవంత్ అభినందనలు!

**కిడ్నీ మార్పిడులతో దేశంలోనే అరుదైన రికార్డు**

**ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు**




**హైదరాబాద్, మే 22:** దేశంలోనే రికార్డు స్థాయిలో రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించిన నిమ్స్ వైద్యుల బృందాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు. జాతీయ స్థాయిలో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందం సేవలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన వైద్యులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) కిడ్నీ మార్పిడిలో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2,000 కిడ్నీ మార్పిడులు పూర్తి చేసింది. ఈ అవయవ మార్పిడులలో దక్షిణ భారతదేశంలోనే నిమ్స్ మొదటి స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా చూసుకుంటే గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ ప్రథమ స్థానంలో ఉండగా.. లూథియానా క్రిస్టియన్ కాలేజీ రెండో స్థానంలో, నిమ్స్ మూడో స్థానంలో నిలిచాయి. ఈ రెండు వేల మంది బాధితులలో 1,900 మంది, అంటే దాదాపు 95 శాతం మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవడం విశేషమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆసుపత్రి రికార్డుల ప్రకారం 2023 జనవరి నుంచి గడిచిన మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో 500 కిడ్నీ మార్పిడులు పూర్తి చేసి నిమ్స్ సరికొత్త చరిత్ర సృష్టించింది.

# డిజిటల్ రంగంలో తెలంగాణే రోల్ మోడల్!

- పౌర సేవలను ప్రజల ముంగిటకే చేర్చేలా రోడ్‌మ్యాప్
- ఆర్థిక వృద్ధికి సరికొత్త ఎకో సిస్టం నిర్మాణం
- ఫైనాన్స్ సమ్మిట్‌లో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మే 22:** డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పౌర సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక సమగ్ర రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో నోవాటెల్ హెచ్‌ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సాంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డిఫైన్ చేసే సరికొత్త డిజిటల్ సమీకరణాలు తెరపైకి వచ్చాయని మంత్రి తెలిపారు. ఈ మార్పులను అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందని, ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుండి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు దేశం సాధిస్తున్న పరివర్తనకు తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్‌లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్... ఈ మూడింటినీ నడిపించేలా ఒక బలమైన ఎకోసిస్టంను అభివృద్ధి చేస్తున్నామని, 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి చేర్చడమే లక్ష్యమని వివరించారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు... నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారని మంత్రి ప్రశంసించారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి సరికొత్త సాంకేతికతల వల్ల ఫైనాన్స్ రంగంలో అపార అవకాశాలు వస్తున్నాయని, అదే సమయంలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప్టో ఫ్రాడ్స్ వంటి సవాళ్లు కూడా పెరుగుతున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ఫైనాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్‌కు అనుగుణంగా స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్‌పై దృష్టి సారించాలని, ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్-ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ఎస్ఈ సీఐఎస్ఓ రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే పాల్గొన్నారు.

# అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతం

**చాందీపూర్,మే22 :** స్వల్పశ్రేణి లక్ష్యాలను ఛేదించే అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్‌లోనున్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక దళాల కమాండ్ (ఎస్ఎఫ్‌సీ) ఆధ్వర్యంలో శుక్రవారంనాడు ఈ క్షిపణ పరీక్ష జరిగింది. ఉపరితలం నుంచి ఉపరితలం పైకి దాడి చేసే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి పరీక్షను ఎస్ఎఫ్‌సీ విజయవంతంగా ప్రయోగించి నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షతో అన్ని కార్యాచరణ, సాంకేతిక పరిమితులను విజయవంతంగా ధ్రువీకరించినట్టు పేర్కొంది. గత ఏడాది జూలైలోనూ ఇదేతరహా పరీక్షను డీఆర్‌డీఓ విజయవంతంగా నిర్వహించింది. ఈ క్షిపణి 700 నుంచి 1,200 కిలోమీటర్ల లక్షాలను సునాయాసంగా ఛేదించగలదు. అణ్వాయుధాలను మోసుకెళ్లే శక్తివంతమైన క్షిపణిగా దీనిని డీఆర్‌డీఓ అభివృద్ధి చేసింది. కాగా, ఈనెల మే 8న అడ్వాన్స్ అగ్ని మిజైల్‌ను ఒడిస్సాలోని అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఇండియా విజయవంతంగా పరీక్ష చేసింది. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టా÷-గ్గ÷టెడ్ రీ-ఎంట్రీ వెహికల్ సిస్టమ్ (ఎంఐఆర్‌వీ)తో ఈ క్షిపణి పరీక్ష నిర్వహించారు. వేర్వేరు ప్రదేశాల్లో ఉన్న బహుళ లక్ష్యాలను ఈ క్షిపణి విజయవంతంగా ఛేదించింది. ఇండియాకు పెరుగుతున్న ముప్పు అవకాశాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను ఎంఐఆర్‌వీ చాటిచెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీఓను ప్రశంసించారు.

# లారీని ఢీ కొట్టిన బైక్ వ్యక్తి మృతి



**ధర్మారం :మే 22 (తెలంగాణ వాణి)**

పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన నారాయణ ఆరోగ్య రిత్యా హాస్పిటల్ కి వెళ్లి ధర్మారం నుండి శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో తన స్వగ్రామమైన పుట్టపల్లికి బైక్ పై వెళుతున్నాడు. ఈ క్రమంలో దొంగతుర్తి గ్రామ శివారులో రోడ్డుపై ధాన్యం లోడు చేస్తున్న లారీకి ఢీకొట్టగా నూకల నారాయణ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు



**లక్షెట్టిపేట మే 22 (తెలంగాణ వాణి).**
లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని కరీంనగర్ చౌరస్తా తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో పోలీసులు నార్కోటిక్ డాగ్ చే విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది. గంజాయి రహిత రాష్ట్రముగా తీర్చిదిద్దడమే భాగంగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కరీంనగర్ చౌరస్తాలోని పలు పాన్ షాపు, హోటల్లు , దాబాలతో పాటు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గంజాయి డ్రగ్స్ లాంటివి విక్రయించిన, వాటికి అలవాటు పడ్డ కేసులు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ చూపాలని ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. యువత బంగారు భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందన్న విషయం గుర్తుపెట్టుకోవాలని వాళ్లను మంచి మార్గంలో నడిపించడంలో పోలీసులకు సహకరించి గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్ తో పాటు పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి




**మందమర్రి మే 22 (తెలంగాణ వాణి విలేకరి)**
జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని మంద మర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం జీ.ఎం కార్యా లయ సమావేశ మంది రంలో ఏరియా పరిధిలోని ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణా లర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుం టూ ఈ వేడుకలను నిర్వ హించాలని అన్నారు.ఈ వేడుకలను విజయవం తం చేయడానికి అధికా రులు, ఉద్యోగులు సింగ రేణి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్. ప్రసాద్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డిప్యూటీ సీ.ఎం.ఓ డాక్టర్ మధుకుమార్, సీనియర్ పర్సనల్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాల పెంపులో జనక్ ప్రసాద్ ది కీలక పాత్ర



**మందమర్రి, మే 22 (తెలంగాణ వాణి విలేకరి)**
కార్మికుల వేతనాల పెంపు లో రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ కీలక పాత్ర పోషించారని ఆయన కృషి వలనే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు సాధ్యమైందని మందమర్రి ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, నరేందర్ లు పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ సమా వేశంలో వారు మాట్లాడు తూ, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్ర మార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను జనక్ ప్రసాద్ పలుమార్లు కలిసి కార్మికుల సమస్యలు, వారి ఆర్థిక ఇబ్బందులను వివరించారని, కార్మికుల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన నిరంతరం కృషి చేశారని అన్నారు.దీంతో రాష్ట్రం లోని సుమారు కోటి 13 లక్షల మంది కార్మికులను సెమి స్కిల్డ్, హై స్కిల్డ్, నాన్ స్కిల్డ్, స్కిల్డ్ అనే నాలుగు విభాగాలుగా వర్గీకరించి వేతనాలను పెంచే నిర్ణయం తీసుకు న్నట్లు పేర్కొన్నారు. ప్రస్తు తం 12 వేల వేతనం పొందుతున్న వారికి 16 వేల వరకు, 15 వేల వేత నం పొందుతున్న వారికి 20 వేల వరకు పెంపు కలిగేలా ప్రభుత్వం చర్య లు చేపట్టిందని అన్నారు. నాలుగు నుండి ఐదు వేల రూపాయల వరకు వేత నాలు పెరిగేలా చేయడం లో జనక్ ప్రసాద్ చేసిన కృషి అభినందనీయమని నాయకులు కొనియాడా రు.కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ నిరం తరం పోరాటం కొనసాగి స్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపర్తి శ్రీనివాస్, సదయ్య, తిరుపతి, కృష్ణమోహన్, రాజేందర్, రాజ్ కుమార్, వంశీ, హరీష్, తిరుపతి, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నవ్య నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**నకిరేకల్ : మే 22 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ పరిధిలోని చెర్వుగట్టు కు చెందిన నవ్య అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ్య మృతి చెందగా నకిరేకల్ మాజీ శాసనసభ సభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ మరియు తదితరులు నవ్య మృతదేహానికి నివాళులర్పించడం జరిగింది.

# అభివృద్ధి కనిపిస్తోంది... కానీ ప్రజల మనసుల్లో ఎందుకు నిలవడం లేదు?



ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ఒక విభిన్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వం కొన్ని రంగాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. విద్య, సంక్షేమం, పరిపాలన, ఉద్యోగాల భర్తీ వంటి అంశాల్లో చర్యలు కనిపిస్తున్నాయి. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే–ప్రభుత్వం చేస్తున్న పనులపై ప్రజల్లో అంతగా చర్చ జరగడం లేదు. ప్రభుత్వం చేసిన అభివృద్ధికంటే, ప్రభుత్వం చెప్పలేకపోయిన అభివృద్ధే ఎక్కువగా కనిపిస్తోంది. ఇదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారుతోంది.

ఒక ప్రభుత్వానికి అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో, ఆ అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా చేయడం కూడా అంతే ముఖ్యం. ఈ విషయంలో గత ప్రభుత్వాలు చేసిన తప్పులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పునరావృతం చేయకూడదు. గతంలో భారీ ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. నగరాలు విస్తరించాయి. మౌలిక వసతులు పెరిగాయి. కానీ ఒక దశ తర్వాత ప్రజల్లో "ప్రభుత్వం మనకు దూరమైంది" అనే భావన పెరిగింది. అభివృద్ధి ఉన్నా, ఆ అభివృద్ధిలో తమ జీవితాలు కనిపించడం లేదనే అసంతృప్తి ఏర్పడింది. చివరకు అదే రాజకీయ మార్పుకు కారణమైంది.

ఇప్పుడు అదే పరిస్థితి మళ్లీ కనిపించకూడదంటే ప్రభుత్వం ప్రజలతో మరింత నేరుగా మాట్లాడాలి. కేవలం ప్రకటనలు కాకుండా, ప్రజల జీవితాల్లో కనిపించే మార్పులనే ప్రధానంగా చూపించాలి. ఈసారి పదో తరగతి ఫలితాలు తెలంగాణలో ఒక కొత్త చర్చకు దారితీశాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఫలితాలు చాలా మందిని ఆశ్చర్యపరిచాయి. కొన్ని జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు గట్టి పోటీ ఇచ్చాయి. ఇది చిన్న విషయం కాదు. ఎన్నో సంవత్సరాలుగా "ప్రభుత్వ స్కూల్ అంటే నాణ్యత ఉండదు" అనే భావన సమాజంలో బలంగా ఏర్పడింది. ఆ అభిప్రాయాన్ని ఈ ఫలితాలు కొంతవరకు మార్చే ప్రయత్నం చేశాయి.

కానీ ఇక్కడే ఒక అసలు ప్రశ్న మొదలవుతోంది. ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు ఇస్తుంటే, ఎందుకు ప్రభుత్వ పాఠశాలల బలం పెరగడం లేదు? ఎందుకు మధ్యతరగతి కుటుంబాలు ఇంకా ప్రైవేట్ స్కూల్లకే వెళ్లాల్సి వస్తోంది? ఎందుకు ప్రతి సంవత్సరం ఫీజులు పెరిగినా, తల్లిదండ్రులు బాధపడుతూ కూడా అదే వ్యవస్థను అంగీకరించాల్సి వస్తోంది?

ఇది కేవలం విద్యా వ్యవస్థ వైఫల్యం కాదు. ఇది ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో ఇంకా పూర్తి స్థాయి నమ్మకం ఏర్పడలేదనే సంకేతం.

ఈరోజు తెలంగాణలో సాధారణ కుటుంబాలను అత్యంతగా వేధిస్తున్న సమస్యల్లో విద్య ఖర్చు ముందుంటోంది. చిన్న పిల్లల అడ్మిషన్ నుంచే వేల రూపాయల పోటీ మొదలవుతోంది. పుస్తకాలు, యూనిఫామ్‌లు, ట్రాన్స్‌పోర్ట్, యాక్టివిటీ ఫీజులు, డిజిటల్ ఛార్జీలు---ఇలా విద్య ఇప్పుడు అవసరానికి మించి వ్యాపారంగా మారిపో యిందనే విమర్శలు పెరుగుతున్నాయి. ఒక ఉద్యోగి జీతంలో పెద్ద భాగం పిల్లల చదువులకే వెళ్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

ఇక్కడ ప్రభుత్వం ఒక కీలకమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. నిజంగా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంచాలంటే, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణపై కఠిన విధానం తీసుకురావాలి. ప్రతి ఏడాది ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకునే పరిస్థితిని ఆపాలి. తల్లిదండ్రులకు వినిపించే వ్యవస్థ ఉండాలి. విద్య సేవగా ఉండాలి కానీ వ్యాపారంగా మారకూడదు.

ఇక్కడ మరో విరోధాభాసం కూడా కనిపిస్తోంది. ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ఫలితాలను గర్వంగా చెబుతోంది. మరోవైపు అదే ప్రభుత్వం ప్రైవేట్ ఫీజుల భారం నుంచి ప్రజలను పూర్తిగా రక్షించలేకపోతోంది. ఈ రెండు విషయాలు కలిసి ప్రజల్లో సందేహాలు పెంచుతున్నాయి.

ప్రస్తుతం ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీపై దృష్టి పెట్టడం ఒక మంచి ఆలోచన. ఎందుకంటే నేటి ప్రపంచంలో కేవలం డిగ్రీలు సరిపోవడం లేదు. ఉద్యోగ అవకాశాలకు సరిపోయే నైపుణ్యాలు అవసరం. ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం అభినందనీయం. కానీ ఇక్కడ కూడా ఒక ప్రశ్న ఉంది. ఈ అవకాశాలు నిజంగా గ్రామీణ యువతకు చేరుతాయా? లేక మళ్లీ నగరాలకే పరిమితమవుతాయా? ఒక సాధారణ రైతు బిడ్డకు కూడా ఈ కొత్త విద్యా వ్యవస్థ ఉపయోగపడాలి. అప్పుడే దాని అసలు విలువ తెలుస్తుంది.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో పెద్ద తప్పు---అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కనిపిస్తున్న బలహీనత. ప్రభుత్వం చేస్తున్న కొన్ని మంచి పనులు కూడా ప్రజలకు పూర్తిగా చేరడం లేదు. ప్రతిపక్షాలు విమర్శలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తుంటే, ప్రభుత్వం తన విజయాలను అంతే బలంగా ప్రజలకు వివరించలేకపోతోంది.

ఇది కేవలం ప్రచార వైఫల్యం కాదు. ఇది భవిష్యత్తులో రాజకీయంగా కూడా ప్రమాదకరమైన పరిస్థితి.

ప్రజలు ఇప్పుడు పెద్ద పెద్ద ప్రకటనల కాలాన్ని దాటి వచ్చారు. సోషల్ మీడియా యుగంలో ప్రతి చిన్న సమస్య క్షణాల్లో ప్రజల్లోకి వెళ్తోంది. అలాంటి సమయంలో ప్రభుత్వం ప్రజలతో నిరంతరం కమ్యూనికేషన్‌లో ఉండాలి. సమస్యలను అంగీకరించాలి. విమర్శలను వినాలి. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అప్పుడు మాత్రమే విశ్వాసం పెరుగుతుంది.

గత ప్రభుత్వం చేసిన ప్రధాన తప్పు కూడా ఇదే. అభివృద్ధి చేసినా, ప్రజలతో భావోద్వేగ అనుబంధం కోల్పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో వెళ్లకూడదు. ప్రజలు ప్రభుత్వాన్ని కేవలం ఎన్నికల సమయంలో కాదు, ప్రతి రోజూ తమ జీవితాల్లో అనుభూతి చెందాలి.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజల్లో మంచి స్పందన తెచ్చుకున్నాయి. కొన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. కానీ ప్రజలు ఇప్పుడు ఒకే ప్రశ్న అడుగుతున్నారు---"మన జీవితంలో నిజంగా మార్పు ఏమిటి?" ప్రభుత్వం ఆ ప్రశ్నకు గణాంకాలతో కాదు, ప్రత్యక్ష ఫలితాలతో సమాధానం చెప్పాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య పెరగాలి అంటే కేవలం ఫలితాలు సరిపోవు. ఒక మంత్రి, ఒక అధికారి, ఒక ప్రజాప్రతినిధి కూడా తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే స్థాయి విశ్వాసం సమాజంలో రావాలి. అదే అసలైన విద్యా సంస్కరణ.

తెలంగాణ భవిష్యత్తు కోసం ఇప్పుడు అవసరం కేవలం అభివృద్ధి కాదు. ప్రజలకు ఆ అభివృద్ధి అనుభూతి చెందే విధమైన పాలన. ప్రభుత్వం చేసిన పని ప్రజల జీవితాల్లో కనిపించాలి. ప్రజల మనసుల్లో నిలవాలి. లేకపోతే అభివృద్ధి గణాంకాల్లో మాత్రమే మిగిలిపోతుంది.ప్రజల విశ్వాసంలో కాదు....

సామాజిక విశ్లేషకులు గంగుల రాజిరెడ్డి
9908351 557

# కార్మిక హక్కుల రక్షణకై పోరాటమే పర్సాకు ఇచ్చే ఘనమైన నివాళి

- సిపిఎం సీనియర్ నాయకులు పి రాజారావు
- కార్మికవర్గ పోరాటాల దిక్సూచి పర్స
- పర్సా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా స్థూపావిష్కరణ సభలో వక్తలు





**కొత్తగూడెం మే 22 (తెలంగాణ వాణి)**
కార్మిక హక్కుల రక్షణకై పోరాటాలు ఉధృతం చేయడమే పర్సా సత్యనారాయణకు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పి రాజారావు అన్నారు. కార్మిక ఉద్యమ నేత వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ ఎమ్మెల్యే పర్స సత్యనారాయణ 11వ వర్ధంతి సందర్భంగా స్థానిక సెవెన్ హిల్స్ దగ్గర నిర్మించిన పర్స స్థూపాన్ని రాజారావు ఆవిష్కరించారు. ముందుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో రాజారావు మాట్లాడుతూ

మొదట గుంటూరు జిల్లా నుండి కారేపల్లికి వచ్చి పర్సా అక్కడి గ్రామస్తులతో పరిచయాలు పెంచుకున్నారు. గ్రామస్థులు పర్సాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలనుకున్నారనీ,మిన్నికంటి పర్వతాలు అనే మిత్రుడు పర్సాకు ఉద్యోగం వచ్చే వరకూ తనింటిలోనే ఆశ్రయం కల్పించాడనీ గుర్తు చేశారు.ఓ రోజున ఆయన పర్సను సింగరేణి హెడ్డాఫీసులో గుమాస్తాగా పనిచేసే దేవూరు శేషగిరిరావుకు పరిచయంచేశాడని,అప్పటికే శేషగిరిరావును సింగరేణిలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించేందుకు సుందరయ్య కొత్తగూడెంకు పంపారనీ గుర్తు చేశారు.ఆయన పరిచయంతో పర్స ఉద్యోగం సంపాదించారు. ఆయనకు కార్మికోద్యమంతో పరిచయాలు ఏర్పడ్డాయి. ప్రారంభంలోనే రహస్యంగా పని చేయాల్సి వచ్చింది. అది రెండో ప్రపంచ యుద్ధకాలం. ఆ కాలంలో కోల్, రైల్వేల్లో ఎలాంటి కార్యకలాపాలూ నిర్వహించడానికి వీల్లేదు. బొగ్గగని పని ప్రాంతాలు మరింత నిషేధాజ్ఞలు ఉండేవి. రాజకీయ, ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు ఒప్పుకునేవారు కాదు. ఉద్యోగం బహిరంగంగానూ, ట్రేడ్‌యూనియన్ నిర్మాణం అజ్ఞాతంగానూ చేయాలి. తర్వాత కొంతకాలానికి పర్సాను టౌన్ కమిటీలోకి తీసుకున్నారు. 1944లో ఖమ్మంలో ఆంధ్ర మహాసభ జరిగింది. దీనికి దేవూరు శేషగిరిరావు పర్సాను వాలంటీరుగా పంపారు.సింగరేణిలో యూనియన్ కార్యకలాపాలు బహిరంగంగానే నిర్వహించడం మొదలుపెట్టారు. 1945 జూన్ 16న కొత్తగూడెంలో యూనియన్ ఏర్పాటు చేయడంలో పరస ముఖ్యమైన పాత్ర పోషించారు. కంపెనీలో యూనియన్ కార్యకలాపాలు పెరుగుతున్నకొద్దీ యాజమాన్యం చూపు పర్సాపై పడింది. డ్యూటీ అవర్స్‌లో యూనియన్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడనీ, యూనియన్ ఆఫీసులో చేయాల్సిన పనిని కంపెనీలో చేస్తున్నాడనీ అభియోగం మోపి పర్సాను పని నుంచి తొలిగించారు. దీంతో కంపెనీలో పెద్ద అలజడి నెలకొంది. పర్సాను పనిలోకి తీసుకోవాలని సుమారు నాలుగైదు వేల మంది కంపెనీ హెడ్డాఫీసు (కొత్తగూడెంలో ఉంది) ముందు బైఠాయించారు. దీంతో యాజమాన్యం దిగొచ్చింది. తిరిగి పనిలోకి తీసుకుంది. ఈ పోరాటమే కార్మిక వర్గంలో వస్తాను గొప్ప నాయకుడిగా తీర్చిదిద్దింది. ఉద్యోగం ద్వారా కార్మిక వర్గ విప్లవంలో పూర్తిస్థాయిగా పాల్గొనలేనని భావించి పర్సా ఉద్యోగానికి రాజీనామా చేసి యూనియన్ బాధ్యతలు చేపట్టారనీ తెలిపారు. నాటినుండి పర్స కార్మికుద్యమాలకు నాయకత్వం వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడుగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారని తన యావత్ జీవితం కార్మికు ఉద్యమానికి అంకితం చేశారని తెలిపారు.

### నిర్బంధ కాలంలో కార్మికోద్యమ నిర్మాత పర్సా

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

1946లో మేడేను నిర్వహించిన సందర్భంగా 1947 లో అరెస్టయిన పర్సా 1953 వరకూ జైల్లోనే ఉన్నారనీ అన్నారు. 1949 మార్చిలో ఔరంగాబాద్ జైలు నుంచి తప్పించుకున్నారు. తర్వాత ఎఐటియుసిలో చురుగ్గా పని చేశారు. 1970లో సిఐటియు స్థాపించే వరకూ అలానే కొనసాగారు. 1962లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారనీ కొత్తగూడెం ప్రాంతంలో దీర్ఘాలికంగా ఇప్పుడు అనుభవిస్తున్న అభివృద్ధి పర్సా సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సాధించినదేనని గుర్తు చేశారు. 1966లో ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అనే నినాదంతో సాగుతున్న పోరాటంలో భాగంగా పార్టీ నిర్ణయం మేరకు ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారనీ తెలిపారు.

### కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న పర్స

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్**

పర్స సత్యనారాయణ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకునేవాడని తెలిపారు. తాను ఎక్కడున్నా కార్యకర్తల బాగోగులు యోగక్షేమాలు కోరుతూ ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపేవాడని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభల సందర్భంగా పరస సత్యనారాయణ మాటలు కార్యకర్తలను ఉత్తేజపరిచేవారని ఉద్యమానికి కార్యోన్ముకులుల చేసే విధంగా తన ప్రసంగాలు ఉండేవని తెలిపారు. అమరజీవులు బండారు చంద్రరావు బత్తుల భీష్మారావు లను నక్సలైట్లు చంపినప్పుడు భావోద్వేగానికి లోనయ్యారని ఈ స్ఫూర్తితో మన ఉద్యమాలు మరింత ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఆదర్శాన్ని నింపారని తెలిపారు.

### త్యాగానికి నిరాడంబతకు ప్రతిరూపం పర్స

**ఏపీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం**

పర్సా తన యావత్ జీవితం కార్మిక ఉద్యమానికి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి అంకితం చేశారని అన్నారు. తన హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంలో ప్రజలు ఇచ్చిన డబ్బును కూడా సిఐటియు ఉద్యమానికి విరాళంగా ఇచ్చారని కార్మికు ఉద్యమం పట్ల అంతటి బాధ్యతతో పనిచేశారని గుర్తు చేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన పరస తన జీవితాంతం నిరాడంబరంగా జీవించాలని కమ్యూనిస్టు విలువలతో జీవించాడని తెలిపారు. పర్స జీవితం నేటి తరానికి ఆదర్శం అని తెలిపారు.

### అధ్యయనం ద్వారానే నాన్న కమ్యూనిస్టు నాయకుడు అయ్యారు

**పర్సా సత్యనారాయణ కూతురు లీల**

కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసేటప్పుడు అనేక కష్టాలు ఆటుపోట్లను ఎదుర్కొన్నాడని, ప్రభుత్వాల నిర్బంధంలో కూడా బంధించబడ్డాడని అయినా ఏనాడు తాను కుంగి పోలేదని తెలిపారు. నిరంతరం అధ్యయనం ద్వారా తనను తాను నాయకుడుగా తీర్చిదిద్దుకొని కార్మిక సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో పనిచేసేవారని తెలిపారు. అధ్యయనం ద్వారానే కార్మికులకు పాఠాలు నేర్పించగలమని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ప్రభుత్వ విధానాల అర్థం చేసుకోకుండా కార్మిక వర్గాన్ని కదిలించలేమని చెబుతూ ఉండేవారని అన్నారు. అధ్యయనమే పోరాటానికి పూరికొల్పుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఎజె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి అన్నవరపు సత్యనారాయణ నర్సారెడ్డి బ్రహ్మాచారి కారం పుల్లయ్య లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధర్మ నబి వీర్ల రమేష్ భూక్య రమేష్ కొండబోయిన వెంకటేశ్వర్లు కోబల్ నిమ్మల వెంకన్న ముదిగొండ రాంబాబు సున్నం గంగ మర్మం చంద్రయ్య యాస నరేష్ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు పెంపు

- రాష్ట్ర ముఖ్యమంత్రి, కార్మిక మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం
- ఔట్సోర్సింగ్ కార్మికులకు సీట్లు పంపిణీ: రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్

**రామకృష్ణాపూర్,మే 22 (తెలంగాణ వాణి):**
తెలంగాణ రాష్ట్రంలో 1.11 కోట్లు కార్మికుల కనీస వేతనాలు పెంచినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ చిత్రపటాలకు క్యాతనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఔట్సోర్సింగ్ కార్మికుల చేతుల మీదుగా పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను గుర్తించి కనీస వేతనాల పెంపు చర్యలు చేపట్టిందని అన్నారు. గత పది సంవత్సరాల కనీస వేతనాల పెరుగుదలంలో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కున్నారని పేర్కొన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఇంటి అద్దెలు, పిల్లల చదువుల ఖర్చులు, వైద్య ఖర్చులు భారీగా పెరిగిన కార్మికుల వేతనాలు మాత్రం పెరగకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ముఖ్యంగా ఔట్సోర్సింగ్, అసంఘటిత కార్మికలు తక్కువ వేతనాలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు సరైన వేతనాలు అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 2న ముఖ్యమంత్రి పర్యటన

**బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**





**ఆసిఫాబాద్ మే 22 (తెలంగాణ వాణి)**

జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డులో జరగనున్న బహిరంగ సభ ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా ఎస్పీ నితికా పంత్ శుక్రవారం పరిశీలించారు. అధికారుల బృందంతో కలిసి సభా స్థలానికి చేరుకున్న కలెక్టర్, ఎస్పీ వేదిక ఏర్పాటు, ప్రజలకు గ్యాలరీలు, పార్కింగ్, రాకపోకల మార్గాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేదిక నిర్మాణం, బారికేడింగ్, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, అగ్నిమాపక ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన దృష్ట్యా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ, మంచినీరు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతా పరంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ నితికా పంత్ పోలీసు అధికారులకు సూచించారు. ట్రాఫిక్ మళ్లింపు, వాహనాల పార్కింగ్, వీఐపీ రూట్ మ్యాప్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో నిరంతరం తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో అదనపు కలెక్టర్, కాగజ్‌నగర్ ఆర్డీవో, డీఎస్పీ, తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులు, సీఐలు, ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిందితులను పునరావాస కేంద్రానికి తరలింపు

**కానిస్టేబుల్ లను అభినందించిన పట్టణ ఎస్సై శ్రీధర్**



**రామకృష్ణాపూర్,మే 22 (తెలంగాణ వాణి):**

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల్లో గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో, న్యాయస్థానం వారిని 15 రోజుల పాటు పునరావాస కేంద్రానికి తరలించాలని ఆదేశించింది.పోలీసులు పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు గంజాయి సేవించినట్లు అంగీకరించారు. దీంతో వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నలుగురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ముగ్గురు గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది.గంజాయి సేవించిన వారిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ సంజీవ్, అఖిల్ రెడ్డి లను పట్టణ ఎస్సై శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి.



**నడిగూడెం మే 22 (తెలంగాణ వాణి)**

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం, నారాయణపురం గ్రామాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఖరీఫ్ సీజన్ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో మాట్లాడారు. గత 65 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో భూసారం దెబ్బతిన్నదన్నారు. కాబట్టి భూసారం పెరగాలంటే ఇప్పటి నుండే ప్రతి రైతు నేలకు పశువుల పెంట, చెరువు మట్టి తోలుకోవాలన్నారు. తొలకరి వర్షాలు కురవగానే జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటి పచ్చి రొట్ట పంటలను సాగుచేసుకోవాలన్నారు. వరి కొయ్యకాలకు కొందరు రైతులు తెలియక నిప్పంటిస్తున్నారన్నారు. దీంతో నేలలో పంటకు, నేలకు మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయాన్నారు. నేల ఆరోగ్యమే పంట అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. కాబట్టి ప్రతి రైతు సహజ సిద్ద వ్యవసాయం పై మొగ్గు చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం

- **క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి**

**రామకృష్ణాపూర్, మే 22 (తెలంగాణ వాణి):**





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక మంచిర్యాల జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గణపతి, ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూర్, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్లు పద్మ, స్వాతి, సంధ్యారాణి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి మాట్లాడుతూ..ఈ సమావేశంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, చేయూత, మహిళా సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు, స్వయం ఉపాధి పథకాలు, పెళ్లి కానుక, పింఛన్లు, ఉచిత బియ్యం, విద్యా సహాయం తదితర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పట్టణ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

## వర్షాకాలం మొక్కజొన్నకు ఇబ్బంది లేకుండా చూడాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల మే 22 ( తెలంగాణ వాణి)**



వర్షాకాలం రానున్న దృష్ట్యా మొక్కజొన్న పంటలకు ఇబ్బందు ల్లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశించారు. శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ గోదా మును కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభం దృష్టిలో పెట్టుకొని మొక్కజొన్న నిలువల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి కూతురు ఇబ్రహీం పట్నం, వేములకుర్తి గ్రామాల సర్పంచులు, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొలుగూరి లక్ష్మికి నివాళులర్పించిన బీఎస్పీ హుజురాబాద్ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)

**జమ్మికుంట మే 22 (తెలంగాణ వాణి)**



బీఎస్పీ సీనియర్ నాయకులు మొలుగూరి శ్రీనివాస్ తల్లి, మొలు గూరి లక్ష్మి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించగా జమ్మికుంట మోత్కులగూడెంలో శుక్రవారం బిఎస్పి నాయకులు వెళ్లి ఆమె చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు దొడ్డె సమ్మయ్య,మారపల్లి మొగిలయ్య, బిసి నాయకులు మామిండ్ల మల్లయ్య, సోషల్ మీడియా అండ్ మీడియా ఇంచార్జ్ మంద జగన్, దళిత నాయకులు, దళితరత్న అవార్డు గ్రహీత, సరిగొమ్ముల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**రైస్ మిల్లర్లను హెచ్చరిం చిన జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల మే 22 (తెలంగాణ వాణి)**



అన్నదాతలు ఆరుగాలం శ్రమకోర్చి పండించిన ధాన్యం విక్రయించేందుకు మార్కెట్ కు తీసుకొని వస్తున్న క్రమంలో తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రైస్ మిల్లర్లను హెచ్చరించారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలో పలు రైస్ మిలర్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ధాన్యం బస్తా 42 కిలోలు తూకం వేయాలని అంతకుమించి అదనంగా తూకం వేసిన ఆ రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే విధంగా కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రైతుల విజ్ఞప్తి మేరకు సమీపంలోని రైస్ మిల్లులను స్థానిక తహసీల్దార్ పోలీస్, వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులకు మేలు చేయాలనే నిర్ణయాలు తీసుకుంటున్నారని దీనికి వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం 42 కిలోలు మాత్రమే తూకం వేయాలని పేర్కొన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, పాక్స్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, అశోక్, రాకేష్ రెడ్డి, ఐకెపి సెంటర్ నిర్వాహకులు మాజీ ఎంపిటిసిలు చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన మంత్రి అడ్లూరి

**ధర్మారం:మే 22(తెలంగాణ వాణి )**



ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన సందినేని పెద్ది కొమురయ్య గురువారం రాత్రి మృతిచెందగాశుక్రవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం మృతునికుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీర్ పాల్, ఏఎంసీ డైరెక్టర్ అరిగే లింగయ్య,సర్పంచ్ లు అవుల మల్లయ్య, సంఘ రంజిత్, నాయకులు కొంరయ్య, కట్ట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కోనరావుపేట పోలీసుల ప్రత్యేక చర్యలు...

- **ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రమాదకర మలుపు**
- **హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన కోనరావుపేట పోలీసులు**
- **చందుర్తి సర్కిల్ సీ.ఐ రవీందర్**

**రాజన్న సిరిసిల్ల,మే 22 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**




కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ పరిధిలోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలో ఉన్న ప్రమాదకర మలుపు వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో కోనరావుపేట పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనదారులను అప్రమత్తం చేయడానికి సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చందుర్తి సర్కిల్ సీ.ఐ రవీందర్ తెలిపారు.ఈ ప్రాంతంలో గతంలో పలు ప్రమాదాలు, ప్రాణనష్ట ఘటనలు సంభవించినందున వాహనదారులు మలుపు వద్ద నెమ్మదిగా ప్రయాణిస్తూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని సీఐ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## బాలానగర్ రైతులకు పచ్చి ఎరువుల విత్తనాల పంపిణీ

**బాలానగర్ మే 22(తెలంగాణ వాణి ప్రతినిది)**

బాలానగర్ మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సెంటర్‌లో శుక్రవారం రైతులకు పచ్చి ఎరువు విత్తనాలను పంపిణీ చేసినట్లు ఏవో సుజాత తెలిపారు. భూమి సారాన్ని పెంచడంతో పాటు పంట దిగుబడులు మెరుగుపడేందుకు రైతులు పచ్చి ఎరువుల వినియోగాన్ని పెంచుకోవాలని ఆమె సూచించారు. ఎరువులు రైతులకు ఇలాంటి జాగ్రతలు తీసుకోవాలో ప్రతిదిచెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు అనసూయ నాయక్, బాలానగర్ స్థానిక నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## బాలానగర్ మండల్ అంగన్వాడి కేంద్రంలో టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ



**బాలానగర్, మే 22(తెలంగాణ వాణి ప్రతినిది)**

బాలానగర్ మండల్ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అంగన్వాడీ టీచర్ల ప్రభుత్వం సరఫరా చేసిన సెల్‌ఫోన్లను గ్రామ సర్పంచ్ గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ కు సేవలను మరింత సమంధ్వంతంగా అందించేందుకు ప్రభుత్వం డిజిటల్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు. సెల్‌ఫోన్ల ద్వారా పిల్లల వివరాలు, పోషకాహార సమాచారం, గర్భిణీలు మరియు బాలింతల డేటాను సులభంగా నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కమల, జెరీన , వార్డ్ మెంబెర్ సతీష్, గ్రామ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి.




**నడిగూడెం మే 22 (తెలంగాణ వాణి)**

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం, నారాయణపురం గ్రామాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వచ్చే ఖరీఫ్ సీజన్ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో మాట్లాడారు. గత 65 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో భూసారం దెబ్బతిన్నదన్నారు. కాబట్టి భూసారం పెరగాలంటే ఇప్పటి నుండే ప్రతి రైతు నేలకు పశువుల పెంట, చెరువు మట్టి తోలుకోవాలన్నారు. తొలకరి వర్షాలు కురవగానే జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటి పచ్చి రొట్ట పంటలను సాగుచేసుకోవాలన్నారు. వరి కొయ్యకాలకు కొందరు రైతులు తెలియక నిప్పంటిస్తున్నారన్నారు. దీంతో నేలలో పంటకు, నేలకు మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయాన్నారు. నేల ఆరోగ్యమే పంట అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. కాబట్టి ప్రతి రైతు సహజ సిద్ద వ్యవసాయం పై మొగ్గు చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులుగా కుర్మే మహేందర్

**బోథ్ మే 22 (తెలంగాణా వాణి ప్రతినిధి)**



బోథ్ మండలం కేంద్రానికి చెందిన కుర్మే మహేందర్ ను రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులుగా నియమిచడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎపిటిసిగా, ఇటీవలే స్థానిక పోరులో సైతం బోథ్ సర్పంచ్ గా కుర్మే అన్నపూర్ణ ను, భార్యను గెలిపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కీ సేవ చేసినందుకు నాకు ఈ పదవి వారించిందని దీనికి కృషి చేసిన ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావుకు, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు ఎమ్మెల్యే కావ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ గ్రంథాలయం చేర్మెన్ సత్తు మల్లేష్, మాజి ఎంపీ సోయం బాపూరావు, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో లింగంపేట నాగన్న బావి అభివృద్ధి




**ఎల్లారెడ్డి, మే 22 (తెలంగాణ వాణి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో నీ లింగంపేట మండల కేంద్రంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన నాగన్న బావిని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో ఆధునిక హంగులతో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక ప్రదేశం ఇప్పుడు ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారింది. నాగన్న బావి పరిసరాలను శుభ్రపరిచి, ఆకర్షణీయమైన లైటింగ్, కూర్చునే ఏర్పాట్లు, పచ్చదనం మరియు అందమైన వాతావరణంతో అభివృద్ధి చేయడం ద్వారా లింగంపేటకు కొత్త అందాన్ని తీసుకొచ్చారు. ముఖ్యంగా యువత, కుటుంబాలు సాయంత్ర వేళల్లో సందర్శించే విధంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దడం విశేషం. ఈ అభివృద్ధితో లింగంపేటకు ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింత కొనసాగించాలని కోరుతున్నారు.

## ఆపదలో ప్రాణదాతగా నిలిచిన సీఐ మహేందర్





**హసన్ పర్తి మే22(తెలంగాణ వాణి ప్రతినిధి)**

హసన్‌పర్తి సీఐ మహేందర్ సమయస్ఫూర్తితో స్పందించి ఓ దంపతుల ప్రాణాలను కాపాడిన ఘటన స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.వివరాల్లోకి వెళ్తే ఏనుమాముల మార్కెట్‌కు వెళ్లి మిర్చి కొనుగోలు చేసి ద్విచక్రవాహనంపై గుంటూరుపల్లికి తిరిగి వస్తున్న రైతు వెంకటస్వామి, పద్మ దంపతులకు ఓఆర్ఆర్ సమీపంలో ప్రమాదం జరిగింది. ప్రయాణిస్తున్న సమయంలో పద్మ కట్టుకున్న చీర అకస్మాత్తుగా వాహనం వెనుక చక్రంలో ఇరుక్కుపోవడంతో బైక్ అదుపుతప్పిరోడ్డుపై పడి గాయపడ్డారు.అదే సమయంలో అటుగా వెళ్తున్న హసన్ పర్తి సీఐ మహేందర్ క్షతగాత్రులను గమనించి వెంటనే స్పందించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా దంపతులను స్వయంగా పోలీసు వాహనంలో ఎక్కించి హసన్‌పర్తి ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.నిత్యం కఠినంగా విధులు నిర్వహించే ఖాకీ దుస్తుల వెనుక దాగి ఉన్న మానవత్వాన్ని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.ఆపదలో ఆదుకున్న సీఐ మహేందర్ సేవాతత్పరతపై స్థానిక ప్రజలు, యువత ప్రశంసలు కురిపించారు.

## అంతర్‌రాష్ట్ర దొంగలపై రైల్వే స్టేషన్లలో 24 గంటల పోలీసుల నిఘా..

**హనుమకొండ మే 22 (తెలంగాణ వాణి టౌన్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత కొద్ది రోజులుగా ఇతర రాష్ట్రాలు నుండి ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన నేరగాళ్ళు ఇండ్ల చోరీలతో పాటు, చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో నిర్థారణ కావడం, ముఖ్యంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ కేంద్ర బిందువుగా వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు మారడంతో నేరగాళ్ళు రైలు మార్గాల ద్వారా ఇక్కడికి చేరుకోని పలు చోరీలకు పాల్పడటం, అనంతరం నిందితులు ఇదే రైలు మార్గం ద్వారా తిరిగి వారి స్వస్థలాలకు చేరకుంటున్నారు. ఇలాంటి నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అంతర్ రాష్ట్ర దొంగలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపోందించారు. ఇందులో భాగంగా అంతర్‌రాష్ట్ర దొంగలను ముందుగా గుర్తిండం అలాగే చోరీల కట్టడికై రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా క్రైమ్స్ అదనపు డిసిపి బాలస్వామి, సిసిఎస్ ఏసిపి సదయ్య అధ్వర్యంలో నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. రెండు బృందాలు చోప్పున వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రభుత్వ రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో విధులు నిర్వహిస్తారు. దేశంలోని వివిధ మార్గాల ద్వారా ముఖ్యంగా ఉత్తర భారత దేశం నుండి వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో అగే రైళ్ళలో ఇక్కడకి చేరుకున్న ప్రయాణికుల్లో ఈ ప్రత్యేక పోలీస్ బృందం సభ్యులు అనుమానిత ప్రయాణికులను గుర్తించి వారిని, వారి సామగ్రిని సైతం కుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వారి నుండి పూర్తి వివరాలను సేకరించిన అనంతరం ఈ ప్రత్యేక పోలీస్ బృందం సభ్యులు అనుమానిత వ్యక్తుల సంబంధిత వ్రేలి ముద్రలు, ముఖాలను ఫేస్ రికగ్నైజేషన్‌తో పాటు పోలీసుల వద్ద వున్న అధునిక పరిజ్ఞానంతో దేశంలోని నేరస్థులకు సంబంధించిన డాటా బెస్‌తో అనుసంధానం చేసి సంబంధిత అనుమానిత వ్యక్తులను పరీక్షంచడం జరుగుతుంది. ఈ తనిఖీల్లో ఒక వేళ తనిఖీ చేసిన వ్యక్తి గతంలో ఏదైన నేరానికి పాల్పడినట్లయితే క్షణాల్లో పోలీసులు వినియోగిస్తున్న టెక్నికల్ డివైజ్‌కు అనుమానితుడి పూర్తి వివరాలు చేరిపోతాయి. దీనితో తక్షణమే పోలీసులు అప్రమత్తమై సదరు అనుమానితులను అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఇదే సమయంలో ఈ బృందాలు తనిఖీలు చేసే సయమంలో అనుమానిత పూర్తి వివరాలను సైతం రికార్డుల రూపం భద్రపర్చడం జరుగుతుంది. నలుగురు సభ్యులు వున్న ప్రత్యేక బృందంలో ప్రతి రైల్వే స్టేషన్‌ల్లో షిఫ్ట్‌ల వారిగా విధులు నిర్వహిస్తు నిరంతరం అనుమానితులను తనిఖీలు నిర్వహిస్తూ అంతరాష్ట్ర దొంగలకు చెక్ పెడుతున్నారు వరంగల్ కమిషనరేట్ పోలీసులు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో వైభవంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమావేశం

**రాజన్న సిరిసిల్ల,మే 22 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే, జిల్లా ఉన్నత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఇటీవల పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ ముఖ్యమంత్రులు పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తెలంగాణ స్ఫూర్తితోనే ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాల ఫైళ్లపై మొదటి సంతకాలు చేయడం మన రాష్ట్ర పాలనకు నిదర్శనమన్నారు. దేశంలోనే తొలిసారిగా కులగణన చేపట్టి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, ఎక్కడా లేని విధంగా రూ.5 లక్షల ఉచిత బీమా పథకాన్ని అందిస్తున్నామని గుర్తుచేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను ధార్మిక మరియు కార్మిక క్షేత్రంగా అభివర్ణించిన ఆది శ్రీనివాస్, గత ప్రభుత్వం నేతన్నలకు



పెట్టిన బకాయిలను తమ ప్రజా ప్రభుత్వమే పూర్తిగా చెల్లించిందని స్పష్టం చేశారు. సిరిసిల్లలో నేతన్నలు తయారు చేసిన 'ఇందిరమ్మ చీరలను' నేడు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆప్యాయంగా కట్టుకుంటున్నారని, గతంలో ఇచ్చిన చీరలను పొలాల్లో పక్షులను బెదరగొట్టేందుకు వాడే పరిస్థితి ఉండేదని విమర్శించారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయాన్ని రూ. 150 కోట్ల నిధులతో మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచిపోయేలా శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామని, ఈ పుణ్యకార్యంలో భాగస్వామ్యం కావడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తోందని, రెండో దశలో పిల్లర్లు, బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్న ఇళ్లకు కూడా నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.రైతుల సంక్షేమంపై పేటెంట్ హక్కు కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్



అందిస్తున్నామని విప్ పేర్కొన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో రూరల్ విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్తగా 10 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్పీడీసీఎల్ ద్వారా రైతులకు సులభంగా మీటర్లు అందజేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలైన హైదరాబాద్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ తరహాలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించేందుకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను' (తెలంగాణ పబ్లిక్ స్కూల్స్) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోందని వివరించారు.గతంలో చట్టాలను తూట్లు పొడిచిన కొందరు వ్యక్తులు ఇప్పుడు ఎక్కడో కూర్చొని ప్రభుత్వంపై పెద్ద పెద్ద వ్యాసాలు రాస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వ ప్రజాదరణను ఏమీ చేయలేరని, రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# గ్రామాలలో అగ్రకులాల పెత్తనం

- పండుగలో పాల్గొనవద్దంటూ 9 మందిని ఏకపక్షంగా బహిష్కరించిన అగ్రవర్ణాలు
- కలెక్టర్కు ఫిర్యాదు చేసిన స్పందన లేదని బాధితుల ఆరోపణ

**వనపర్తి , మే 22, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**

80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కులం పేరుతో దూషిస్తూ బీసీ,ఎస్సీ, ఎస్టీల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్న అగ్రకులాలు, గ్రామంలో నిర్వహించే పోచమ్మ గుడి, ధ్వజస్తంభం ప్రతిష్ట, బొడ్రాళ్ళ ప్రతిష్ట ఉత్సవాల్లో గ్రామంలో ఉండే తొమ్మిది కుటుంబాలను పండుగలో పాల్గొనవద్దు,పండుగకు చందాలు ఇవ్వవద్దని అగ్రకులాల షరతు. ప్రజా పాలనలో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన స్పందించని వనపర్తి జిల్లా కలెక్టర్. పూర్తి వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, బలిజపల్లి గ్రామంలో త్వరలో జరుగబోయే పోచమ్మగుడి, ధ్వజస్తంభం ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాల్లో గ్రామానికి చెందిన 9 మంది ఎస్సీ,ఎస్టీ, బీసీ ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనకుండా దౌర్జన్యంగా, ఏకపక్షంగా అగ్రకుల నాయకులు భహిష్కరించారు.వద్యవత్ నరేష్ తండ్రి రాములు, రమేష్ గౌడ్ తండ్రి పకీరయ్య గౌడ్ గ్రామానికి చెందిన ఏడుగురుపై గ్రామ పంచాయతి గ్రామ సభలో బలిజపల్లి గ్రామంలో పోచమ్మగుడి, ద్వజస్థంబం ప్రతిష్ట, బొడ్రాయిల ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించాలని తీర్మాణించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటిని ఎన్నుకోవడం జరిగింది. అయితే ఇట్టి ఉత్సవాలలో వద్యావత్ నరేష్, రమేష్ గౌడ్ లతో పాటు మరో 7 గురుని పాల్గొనవద్దని, వారివద్ద నుండి ఎలాంటి విరాళాలు సేకరించకూడదని ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారు. కారణం అడుగగా ఈ క్రింది విషయాలను ప్రస్తావించారు. గతంలో రెండు గ్రామాలు ఒకే గ్రామపంచాయతిగా వున్నవాటిని బలిజపల్లి, జంగమాయపల్లి గ్రామాలు వేరు వేరు గ్రామ పంచాయతీలుగా



చేసినందున అట్టి రెండు గ్రామాలను కలిపి నూతన మండల కేంద్రంగా కావాలని మేము ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. దీనితో అట్టి విషయముపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. పైతెలిపిన గ్రామస్థులకు, కమిటికి ఈ విషయము నచ్చక వారిపై కక్ష్యగట్టి ఉత్సవాల్లో పాల్గొనకుండా చేస్తున్నారు. ఈ విషయంపై శుక్రవారం ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల ఆధ్వర్యంలో బలిజపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ మాపై అగ్రకుల గ్రామ బహిష్కరణ కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు. ఎమ్మెల్యే మెగా రెడ్డి గెలవడానికి మేము ఎంతో కృషి చేశాము కానీ ఈరోజు మమ్ములను కుల బహిష్కరణ చేసిన ఇంతవరకు నోరు మెదపడం లేదు. అధికార పార్టీ అయినా మా పైన ఇంత జరుగుతున్న కూడా ఎమ్మెల్యే స్పందించకపోవడం చాలా బాధాకరం నేను గతంలో రెండుసార్లు జంట గ్రామాలకు సర్పంచ్ గా పనిచేసిన జెడ్పిటిసి గా పనిచేసిన ఎమ్మెల్యేగా గెలుపుకు గ్రామంలో ప్రధాన పాత్ర



పోషించిన నాకే ఈరోజు ఇంత జరుగుతూ ఉంటే ఎమ్మెల్యే స్పందించకపోవడం చాలా బాధాకరం. నాకే ఇలా ఉంటే సాధన ప్రజల పరిస్థితి ఏంటని ఆలోచించాలన్నారు. ఊరు బాగు కోసం మేము కష్టపడుతుంటే మాపై దాడులు చేసి కొట్టడం, బహిష్కరించడం ఏంటని అన్నారు. ఇంత చేసిన వారి పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే ధర్నా పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ధర్నా రోడ్డుపై నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అరెస్టు చేయడం జరిగింది. ఇలాంటి అక్రమ అరెస్టులకు మేం భయపడే ప్రసక్తే లేదని మాకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్, జెడ్పిటిసి, నరేష్ నాయక్ వార్డు మెంబర్, రాచాల యుగంధర్ గౌడ్ బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు, కొమ్ము చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, చీర్ల చందర్, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్, కిషన్ నాయక్,బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,ఎండి మైముద్ అధ్యక్షుడు, రాములు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.. సత్యనారాయణపురంలో అవగాహన శిబిరం

**చర్ల, మే 22 (తెలంగాణ వాణి)**

తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె) భద్రాద్రి కొత్తగూడెం నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన కార్యక్రమం చర్ల మండలం సత్యనారాయణపురంలో విజయవంతంగా జరిగింది. సుమారు 90 మంది రైతుల పాల్గొన్న ఈ శిబిరంలో పంటల శాశ్వత ఆరోగ్యం, ఆదాయోపాధి మార్గాలు మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై వివిధ శాస్త్రవేత్తలు సూచనలు ఇచ్చారు.

డా. టి. భరత్ (కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్): మార్కెట్ డిమాండ్ కలిగిన, పీ జే టీ ఎస్ ఏ యు విడుదల చేసిన వరి రకాలనే సాగించండి; అధిక ఎరువుల వాడకంతో భూసారం తగ్గుతుందన్నారు. పురుగు మందుల బదులు వేపనూనె, జిగురు



అట్టల వంటి సహజ పరిష్కారాలను ఉపయోగించాలని, అలాగే ఇంట్లోనే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో కూరగాయలు సాగింపజేయాలని సూచించారు.

బి. శివ (ఉద్యాన శాస్త్రవేత్త): ఒకే పంట సాగింపులో లాభం అతి తక్కువగా ఉందని, ఆయిల్ పామ్ వంటి వేరే పంటల ద్వారా పంట మార్పిడి చేపట్టితే స్థిర ఆదాయం మరియు నేల ఆరోగ్యం మెరుగవుతుందని ఇచ్చారు.శ్రీమతి లావణ్య (మండల వ్యవసాయ అధికారి): పచ్చి రొట్ట (కవర్ క్రాప్) పాయర్లతో నేల ఆరోగ్యం కాపాడుకోవాలని, ప్రతి రైతు ఫార్మర్స్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని భావ్యం చెప్పారు.

సాయి షణ్ముఖ్ (మైరాడ ఎన్జీవో): (ఐటీసీ – ఎంఎస్కె) బంగారు భవిష్యత్తు సహకారంతో వరిలో సంస్కరణాత్మక వెదజల్లే విధానాలు అవలంబించమని సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రామకృష్ణ, ఆఫ్రిద్, వినీల ; మైరాడా సోషల్ మొబిలైజర్ నవీన్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు

- కాంగ్రెస్ నేతల హెచ్చరికలు

**చౌటుప్పల్,మే 22 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

మునుగోడు అభివృద్ధి ప్రదాత, అవినీతి మచ్చలేని నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నియోజవర్గ కాంగ్రెస్ నాయకుడు పబ్బు రాజు గౌడ్ పై సోషల్ మీడియాలో జరుగుతున్న నిరాహార అసత్య ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంప్ లక్కారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక దమ్ము, ధైర్యం లేదని టీఆర్ఎస్ నాయకులు ఇలాంటి దిగజారి రాజకీయాలు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఆర్థికంగా బలపడి సొంతంగా కారు కొనుక్కుంటే కూడా ఓర్వ లేకపోతున్న టిఆర్ఎస్ నాయకులు కుటీల బుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని నేతలు ఎద్దేవా చేశారు. పచ్చకామర్లు వచ్చినవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అవినీతి అక్రమాలకు పాల్పడి డబ్బే పరమావధిగా బతికిన వారు తమ కష్టపడి సంపాదించుకున్న సొమ్ము కూడా అవినీతిగా కనిపిస్తుండటంలో ఆశ్చర్యం లేదు. తామంతా నిక్క చైనా, నిజాయితీగల నాయకుడు రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని, తమ పార్టీలో మునుగోడు నియోజకవర్గంలో గాని అవినీతికి తావు లేదని స్పష్టం చేశారు. ఒకవేళ తమపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి బిఆర్ఎస్ నేతల వద్ద ఏవైనా ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మునుగోడు ఎన్నికల



సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు మొగుదల రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు పనిముట్లు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్



**బూర్గంపాడు మే 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం, బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మందా నాగరాజు మరియు ఉప సర్పంచ్ గుండె వెంకన్న సంబంధిత మండల అధికారుల నేతృత్వంలో ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోనే ఉపాధి లభించేలా గ్రామ అభివృద్ధి పనులను ప్రోత్సహించేందుకు 2006 లో ఇందిరమ్మ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చిందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అత్యధిక వేసవిదృష్ట్యా ఆరోగ్యంపట్ల ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని కోరిన స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత మండల అధికారులు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"తో జిల్లా అభివృద్ధికి బాటలు

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, మే:22(తెలంగాణ వాణి ప్రతినిధి)**
శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతోనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామీణ, నియోజకవర్గ స్థాయిలలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, విద్య, వైద్యం, 'అరైవ్ అలైవ్', రైతు వారోత్సవాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్లు దత్తాద్రి, అంకం మౌనిక, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిణిని కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు

- నేరడిగొండ పోలీస్ స్టేషన్లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు
- విలేఖరి పేరుతో బెదిరింపులకు పాల్పడ్డ నిందితుడు
- ఇచ్చోడ రూరల్ సిఐ సిహెచ్ రమేష్

**ఇచ్చోడ మే 22(తెలంగాణ వాణి)**
నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ రూరల్ సిఐ సిహెచ్ రమేష్ తెలిపారు. సి ఐ కథనం ప్రకారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన సాయి కీర్తన (28), (ఎస్టీ) కులానికి చెందిన ఆమె ప్రస్తుతం నేరడిగొండ మండలంలోని కుమారి క్లస్టర్‌లో వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. యాసంగి సీజన్ పంట నమోదు ప్రక్రియలో భాగంగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల క్రాప్ బుకింగ్ పనులను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సమయంలో కుమారి గ్రామానికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి విలేకరిని అంటూ, గతంలో పూర్తయిన తన వివరాలను తిరిగి నమోదు చేసుకోవాలి అంటూ, తరచూ ఫోన్ చేసి తన భూమి నమోదు విషయమై ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు. అలాగే తన పని చేయనివ్వనని, తన గ్రామంలో తక్కువ కులాల వారు పనిచేయకుండా చూస్తానని కులం పేరుతో అవమానిస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 130/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇచ్చోడ సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న నాగిరెడ్డిపేట ఎంపీడీవో



**నాగిరెడ్డిపేట మండలం మే 22:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
శుక్రవారం రోజున 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన షబ్బీర్ అలీ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో గా నాగిరెడ్డిపేట మండలం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అవార్డును అందుకున్నారు . కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవోకు మెమెంటో తో పాటు సర్టిఫికెట్ను ముఖ్య అతిథి షబ్బీర్ అలీ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వ , అధికారులు అందజేశారు . ఇట్టి అవార్డును అందుకున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ... నాకు అవార్డు పొందడానికి సహకరించిన మండలంలోని గ్రామాల కార్యదర్శిలకు , ప్రజలకు , నాయకులకు ధన్యవాదాలు తెలిపారు .

# అక్రమ మట్టి రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- అక్రమ మట్టి రవాణాపై 19 కేసులు నమోదు, 45 వాహనాలు సీజ్
- అనుమతిలేని అక్రమ మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా
- అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా, నిల్వ చేసినా సమాచారం అందించండి
- ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల,మే 22 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
అనుమతి లేకుండా మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి జిల్లాలో అక్రమ మట్టి రవాణాను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు అక్రమ మట్టి రవాణాకు సంబంధించి మొత్తం 19 కేసులు నమోదు చేసి, 45 వాహనాలను(27 ట్రాక్టర్లు,11 టిప్పర్స్, 07 జేసిబి లు) సీజ్ చేసినట్లు వెల్లడించారు. అక్రమ మట్టి రవాణాపై పోలీసుల వరుస దాడులు కొనసాగిస్తూ కేసులు నమోదు చేయడం, వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని,జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతి పొందాలని,లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించినా,తవ్వకాలు చేసినా,నిల్వ చేసినా సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

**గడిచిన వారం రోజులలో జిల్లాలో అక్రమ మట్టి రవాణాపై నిర్వహించిన డ్రైవ్ వివరాలు :**

తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 3 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 ట్రాక్టర్లు,ఒక జేసీబీని సీజ్ చేశారు. బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక జేసీబీ, 4 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి 2 టిప్పర్లు, 5 ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేశారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేసి ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం

- బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలి
- క్షేత్రస్థాయిలో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి
- డీలర్ల సంక్షేమానికి, హక్కుల సాధనకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటాం
- ప్రభుత్వానికి, లబ్ధిదారులకు మధ్య వారధులుగా నిలవాలి
- సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ల పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- రేషన్ డీలర్ల జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే



**కొత్తగూడెం మే 22 (తెలంగాణ వాణి)**
రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సమావేశం శుక్రవారం పట్టణంలోని మార్వాడి సత్రంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రేషన్ డీలర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్ల పాత్ర కీలకమైనదని, నిరుపేదలకు సక్రమంగా రేషన్ అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డీలర్లు ఎదుర్కొంటున్న ప్రతి న్యాయమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. విధుల్లో ఎలాంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా ఆయన డీలర్లకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధన్ రాజ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొమ్మేటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం



**కరీంనగర్:మే 22 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 40శాతం వరి ధాన్యాన్ని కూడ ప్రభుత్వం కొనుగోలు చేయలేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాను వారి కార్యాలయంలో కలసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలులో అవకతవకలు నెలకొని ఉన్నాయన్నారు. కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగు తున్న అక్రమాలు, తూకాల్లో మోసాలను అరికట్టి, తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. గత 45 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత తీవ్రంగా ఉందన్నారు. మట్టి తరలింపుపై ఉన్న శ్రద్ధ ధాన్యం కొనుగోళ్లపై పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యపు సంచులకు చెదలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రతి క్వింటాలు వడ్లకు ఏకంగా 10 కిలోల వరకు తరుగు పేరిట కట్ చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 'ఏ' గ్రేడ్‌గా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సైతం ఇప్పుడు 'బి' గ్రేడ్‌గా మారుస్తూ క్వింటాల్‌కు రూ.20 వరకు తగ్గిస్తున్నారని, అదనంగా 'తాలు' నెపంతో వడ్లను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. లారీ యజమానులు ప్రతి బస్తాకు రెండు రూపాయల చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో దాదాపు 60 శాతం వరిధాన్యం ఇంకా కేంద్రాల్లోనే మూలుగుతోందని, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే మట్టి తరలింపు లారీలను నిలిపివేసి, ఆ లారీలను ధాన్యం రవాణాకు మళ్ళించి, యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని రవిశంకర్ జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డీలు, పలువురు బారాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

**ఘనంగా జయంతి వేడుకలు**





**కరీంనగర్ మే 22 (తెలంగాణ వాణి ప్రతినిది)**
దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కొనియాడారు. ఎం. భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను శుక్రవారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ తో పాటు సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్యకు, ప్రగతికి భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశా లలను స్థాపించి, వారి అభ్యు న్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఇలాంటి వేడుకలు దోహద పడతాయన్నారు. భాగ్య రెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి హై స్కూల్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి



**వనపర్తి : మే 22, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**
వనపర్తి జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ వాణి హై స్కూల్ ఆత్మకూర్ విద్యార్థులు సి.దీప్తి (579/600),ఎస్.కె.బోజుడు (575/600) విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్ బహుమతి ప్రధానోత్సవంతో అభినందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ,జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని. శుక్రవారం వనపర్తి జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో విద్యా వారోత్సవాలు 2026,విద్యా విజయోత్సవ కార్యక్రమంలో ఎస్ఎస్‌సి 2026 ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా, మండల టాపర్ లను సత్కరిస్తూ, అభినందించిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి. ఈ సందర్భంగా శ్రీ వాణి హై స్కూల్ ఆత్మకూరు విద్యార్థులు సి.దీప్తి (579/600), ఎస్.కె.బోజుడు (575/600) విద్యార్థులను జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించినందుకుగాను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ,జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని విద్యార్థులను సత్కరించి, సర్టిఫికెట్ బహుమతి ప్రధానోత్సవంతో అభినందించారు. కార్యక్రమంలో నరేంద్ర కుమార్ (డిఐఈఓ),మదిలేటి (డిసిఇబి),గణేష్ కుమార్ (ఎసిఇజి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ వాణి హై స్కూల్ విద్యార్థులను, వారికి సహకరించిన పాఠశాల అడ్వైజర్ టి.జే విశ్వేశ్వర్, ప్రిన్సిపల్ లతా గంగాధర్ ని,ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. వారందరికీ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలంగాణ ఉద్యమ కారుల సమావేశంలో ముంబై నాయకులు

**హైదరాబాద్:మే 22 (తెలంగాణ వాణి)**



తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలం గాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నిజమైన ఉద్యమకారులను గుర్తించా లని "తెలంగాణ ఉద్యమకా రుల సమన్వయ కమిటీ" ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం విజయవంతంగా సాగింది. ఇందులో ఉమ్మడి వరంగల్,ఉమ్మడి కరీంనగర్, ట్విన్ హైద్రాబాద్ సిటీలు, మరి ముఖ్యంగా ముంబై మహానగరం నుంచి, ఇంచు మించు మొత్తం 150మంది ప్రతినిధులు హాజరైయ్యారు. ఐతే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించేం దుకు ఏర్పాటు చేసిన "కేశవరావు (కేకే) కమిటీ" రాజకీయ పార్టీలకు అతీతం గా నిజమైన ఉద్యమకారుల కు గుర్తింపు లభించే విధంగా నిస్పక్షపాతంగా పనిచేయా లని ఈ సందర్భంగా నాయ కులు కోరారు. ఈ సమావే శానికి ముంబై మహానగరం నుంచి "ముంబై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ" వైస్ ప్రెసిడెంట్ కాసుల నర్సింహ గౌడ్ హాజరై ముంబై రీజియన్ (ముంబై,నవీ ముంబై,భివండి ప్రాంతా) ల్లో అనాడు జరిపిన అనేక ఉద్యమ కార్యక్రమాల చరిత్రను సవిస్తరంగా వివరించారు. అయితే కేకే కమిటీ వారు ముంబై రీజియన్లోని కార్యకర్త, నాయకులను గుర్తించాలని, తాము అన్ని రకాల ఆధారా లు సేకరించి సమర్పించే పనిలో ఉన్నామని నర్సింహ గౌడ్ సభ ముఖాన తెల్పారు. సభకు తెలంగాణ ఉద్యమ కారుల సమన్వయ కమిటీ సమన్వయకర్త రామగిరి ప్రకాశ్ చారి అధ్యక్షత వహించారు






## సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు

**కొత్తగూడెం సింగరేణి మే 22 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం ఏరియాలో శుక్రవారం మల్టీ డిపార్ట్‌మెంటల్ టీమ్ సమావేశాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు వీకేసీఎం మైన్, ఏరియా స్టోర్స్‌లో, మధ్యాహ్నం 3 గంటలకు ఎంవీటీసీలో సివిల్, ఎస్ అండ్ పీసీ, డిస్పెన్సరీ, ఎంవీటీసీ విభాగాల ఉద్యోగులతో వేర్వేరుగా సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు సంస్థ ప్రస్తుత పరిస్థితులు, బహిరంగ మార్కెట్లో నెలకొన్న పోటీ, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఉద్యోగి క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గతంలో సాధించిన ఘన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని నాణ్యమైన ఉత్పత్తి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల వినియోగం, ఆర్థిక వ్యవహారాలు, లాభనష్టాలు, రక్షణ, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు వివరించారు. గనుల పరిస్థితులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలు, పోటీ పరిస్థితులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉత్పత్తి ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సమయపాలన, రక్షణ నియమాలు పాటించి అధిక ఉత్పత్తి సాధించాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి రెగ్యులర్‌గా విధులకు హాజరై ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని, సంస్థ అభివృద్ధే ఉద్యోగుల భవిష్యత్‌కు బలమని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తే మార్కెట్లో సింగరేణి బొగ్గుకు మరింత ఆదరణ లభిస్తుందని వివరించారు. ఈ సమావేశాల్లో ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు, ఏజీఎం (ఫైనాన్స్) బీబత్స, డీజీఎం (ఐఈడీ) యోహన్, ఎస్ఈ నాగభూషణం, డీజీఎం (ఏరియా స్టోర్స్) లక్ష్మణమూర్తి, వీకేసీఎం మేనేజర్ మురళి, ప్రాజెక్టు ఇంజనీర్ హరిప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, వీటీసీ మేనేజర్ లక్ష్మణ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ అభిలాష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఐఈడీ) వి.మణి, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఎం.ఆర్.కే ప్రసాద్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ గోపు కుమార్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కార్మికుల్లో కొత్త ఆశలు నింపిన కాంగ్రెస్ ప్రజా పాలన

### ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్



**కొత్తగూడెం సింగరేణి, మే 22 (తెలంగాణ వాణి)**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాన్ని రూ 16 వేల నుంచి రూ 20 వేలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికుల్లో కొత్త ఆశలు నింపిందని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ అన్నారు. శుక్రవారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయం 2026 జూన్ 1 నుంచి అమల్లోకి రానుండటంతో రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించారని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి సహకారంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వివరించారు.గత పదేళ్లుగా కనీస వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పెరుగుతున్న నిత్యావసర ధరలు, జీవన వ్యయాల నేపథ్యంలో ఈ వేతన పెంపు కార్మిక కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తుందని ఎండీ రజాక్ తెలిపారు. ముఖ్యంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరంగా మారనుందని, విద్య, వైద్యం, గృహ నిర్వహణ వంటి అవసరాలను తీర్చుకోవడంలో కీలకంగా దోహదపడుతుందన్నారు. కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ఈ నిర్ణయం మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కార్మిక సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్‌లకు కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రటరీలు చిన్ని, సకినాల సమ్మయ్య, ఎం. కొమురయ్య, పోశం శ్రీనివాస్, డి. శంకర్ బాబు, కె. నటరాజ్, జల్లి కిరణ్, భానుకమల్, రాజశేఖర్, సూర్యనారాయణ, శ్రీనివాస్, మేకల మహేష్, నరేష్, చంద్రశేఖర్, సంజయ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు 80 శాతం జరిగిందనడం ప్రజలను తప్పుదారి పట్టించడమే

సీఎం రేవంత్‌రెడ్డి ధాన్యం కొనుగోలు 80 శాతం జరిగినట్లు చెప్పడం పూర్తిగా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనని బీజేఎల్పీ నేత మహేశ్వర్?రెడ్డి ఆరోపించారు. కొనుగోలు జరిగి ఉంటే ఎక్కడికి తీసుకెళ్లిన తాము సిద్ధంగా ఉన్నామని సవాల్?విసిరారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కలిసి రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను పర్యటించి వడ్ల కొనుగోలు ఎంత జరిగింది? జొన్నల కొనుగోలు ఎందుకు ప్రారంభించలేదో వంటి విషయాలు తెలుసుకుని ప్రజలు వివరిస్తామన్నారు. మూడు రోజుల్లో పర్యటన వివరాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రైతు సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వారు పడుతున్న గోస పట్ల బీజేపీ భరోసాగా నిలబడుతుందన్నారు. ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు జూన్‌లో వచ్చే మాన్సూన్‌కు రైతులు మళ్లీ సిద్ధం కావాల్సిన పరిస్థితి ఉంది. కానీ రాష్ట్రవ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయడం లేదు. లారీలు, గన్నీ బ్యాగులు సరిపడ లేకపోవడంతోఅన్నదాతలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కార్మికుల వేతనాల పెంపు ముఖ్యమంత్రి ప్రకటనలో స్పష్టత, సమగ్రత లేదు

- **కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందట అలా ఉన్నది జీతాల పెంపు**
- **ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాలి**
- **జీవో నెంబర్ 60 ని అమలు చేయాలి**
- **సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచకపోవడం దారుణం**
- **టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి సతీష్**

**కొత్తగూడెం సింగరేణి మే 22 (తెలంగాణ వాణి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి 11 లక్షల మంది కార్మికులకు వేతనాలు పెంచుతున్నానంటూ చేసిన ప్రకటనలో స్పష్టత, సమగ్రత లేదని టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి సతీష్ ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. ప్రకటనలో గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు జోన్లుగా ప్రకటించడం, ప్రకటించిన వేతన పెంపులో వాస్తవాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రి ప్రకటించిన దాంట్లో అనేక ప్రశ్నలు కార్మికుల ముందుకు, వస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లు ఉన్నాయని వివరించారు. వాటిల్లో ఐదు జీవోలకు 2021లో బేసిక్ వేతనం రు. 18,000గా నిర్ణయించారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి దానిని తుంగలో తొక్కారన్నారు. వాటి బేసిక్ వేతనం గురించి మాట్లాడకుండా, కొత్త ప్రతిపాదనలతో ముందుకు రావడం అనేక అనుమానాలకు దారి తీస్తుందని తెలిపారు. బేసిక్ వేతనాన్ని పెంచకుండా, వీడిఏకు సంబంధించినది ప్రకటన లేకుండా ఏక మొత్తంగా జీతాల పెంపకం ప్రకటించడంలో స్పష్టత లేదు, సమగ్రత అంతకన్నా లేదని



పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చూపించిన వేతనాలు ఏ రంగ కార్మికులకు వస్తున్నాయన్నది కూడా చెప్పకుండా, వాటి మీద ఎక్కువ మొత్తంలో జీతాలు పెంచు తున్నట్టు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు.

ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ జీవో 11 ప్రకారం నేడు అన్స్కిల్కు రు.13,098, సెమి స్కిల్కు రు.14,287, స్కిల్డు్కు రు. 15,476, హైలీ స్కిల్డు్కు రు. 23,683 ప్రస్తుతం చెల్లిస్తున్నదని వివరించారు.ముఖ్యమంత్రి ప్రకటించిన దాంట్లో రూ.20 వేలుగా ప్రకటించారని, దీనితో రూ.23,683 వస్తున్నా హైలీ స్కిల్డు్కు రు. 3,683లు కోత విధించారని తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో చేస్తున్న అన్ని ప్రాంతాల్లో అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగులకి ఒకే వేతనం వారికి అమలు అవుతుంది. వివిధ కేటగిరీలలో ముఖ్యమంత్రి ప్రకటించిన దాని కంటే ఎక్కువే పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రకటించిన జీవో అమల్లోకి వెళ్తే "కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది అన్నట్టు" కార్మికుడు ఆల్రెడీ పొందుతున్న జీతం తగ్గిపోతుందన్నారు. కార్మి కుడికి వేతనం ఏ స్థాయిలో పెరిగిందో స్పష్టత లేకపోవడం మూల ంగా, ఇప్పుడు పొందుతున్న జీతం తప్పనిసరిగా తగ్గే అవకాశాలే మెండుగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కార్మికులు అంటే ఎవరు అనేది కూడా స్పష్టత లేదని వ్యాఖ్యా నించారు. కార్మిక సంఘాలు సుదీర్ఘకాలంగా కనీస వేతనం రు.26,000 ఉండాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. దానికి అనుగుణంగానే వేతన సవరణ చేయాలని టీయుసీఐ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ధరల పెరుగుదల 200 శాతం దాటిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రకటనలోని వేతనాలు ఏ రకంగా? ఏ సిరీస్లో జీతాలు పెంచారానేది కూడా తెలియని అయోమయంలోకి కార్మిక వర్గాన్ని నెట్టిందని వివరించారు.

రాష్ట్రంలో వేతన సవరణ జరగక సంవత్సరాలు అవుతున్నదని, ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. వేతనాలు పెరగటం లేదని,ఈ స్థితిలో కార్మిక సంఘాల డిమాండ్ శాస్త్రీయంగా, సహేతుకంగా ఉన్నదన్నారు.వేతనాల పెంపుదలకు డాక్టర్ ఆక్రాయిడ్ సూత్ర ఆధారంగా జీతాలు పెంచాలని టీయుసీఐ కోరుతున్నది. ఈ రాష్ట్రంలో ఉన్న మిగతా షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ జీవోలు ఏమవుతాయో కూడా పేర్కొనలేదన్నారు. వీడిఏ అమలు అవుతుందా లేదా అనే స్పష్టత కూడా లేదని పేర్కొన్నారు.

కావున, కార్మిక వర్గానికి అన్యాయం చేయకుండా ప్రస్తుతం పొందుతున్న వేతనాల పైననే కనీసం 2021 సంవత్సరంలో నిర్ణయించిన రూ. 18 వేల పైనే జీతాలు పెంచడం, వీడిఎను అమలు చేయడం తప్పనిసరిగా ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు. మూడు జోన్ల ప్రకటన కూడా అశాస్త్రీయమైనదని వ్యాఖ్యానించారు.

2021 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఐదు జీవోల్లో బేసిక్ వేతనం రు.18 వేల నిర్ణయించిందని,దానిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. కనుక 21లో ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన జీవోల ప్రాతిపదికగా, మిగతా 68 షెడ్యూల్డ్ జీవోలకు వర్తింపచేయాలని, టీయుసీఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్స్ ఉద్యోగుల వేతనాల పెంపును జీవో 60 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన తన ప్రకటనలో హెచ్చరించారు.

## జిల్లాను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి అవసరం : కలెక్టర్ అంకిత్

- **సమన్వయంతోనే ప్రజా పాలన విజయవంతం : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
- **ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం**

**భద్రాద్రి కొత్తగూడెం, మే 22 (తెలంగాణ వాణి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఐటిడిఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు కలెక్టర్, ఎమ్మెల్యేలు వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించి, అమలవుతున్న పథకాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రగతిని వివరించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పారదర్శక పాలన కోసమే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, గ్రామాలు, వార్డుల్లో



సంక్షేమ వారోత్సవాలు, ఆరోగ్య శిబిరాలు విస్తృతంగా నిర్వహించామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా పనిచేస్తే భద్రాద్రి కొత్తగూడెంను రోల్ మోడల్ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేస్తేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జూన్ 12న జరిగే ముగింపు ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం



దేశంలోనే ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అయితే వాటిపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి దోహదపడుతోందని, కార్పొరేషన్ పరిధిలోని 65 డివిజన్లలో పారిశుద్ధ్య, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

- **అభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి**
- **జిల్లాలో సమర్థవంతంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక**

**కరీంనగర్: మే 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సమర్థవంతంగా జరిగిందని, క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి సభ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా 10 అంశాలతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారులు ప్రతి గ్రామం పర్యటించి ప్రజలతో మమేకమయ్యారని,వారి సమస్యలు తెలుసుకున్నారని, అవసరాలను గుర్తించారని పేర్కొన్నారు.గ్రామ,మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు,అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శిక్షణ, సంక్షేమం,అవగాహన సదస్సులు వంటివి ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు ప్రజా సమస్యలను తెలుసుకున్నారని,వాటి పరిష్కారానికి ప్రణాళికతో ముందుకు వెళ్తామని వివరించారు.అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో పాటు,ప్రజా అవసరాలను గుర్తించామని తెలిపారు.ప్రతి చివరి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరేవరకు తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. అందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు.గ్రామస్థాయిలో అభివృద్ధి



పనులకునిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం అభివృద్ధిని ప్రోత్సహించాలని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం చైతన్య పరచడం,భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటి కార్యక్రమాల దృశ్య ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.అధికారులు ప్రజలతో మమేకమై అనేక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించారని అన్నారు. మరిన్ని పెండింగ్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ నిబంధనలపై



విస్తృత అవగాహన కల్పించామని అన్నారు.సుమారు 1500 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి 500 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ 66 డివిజన్లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం ద్వారా సానిటేషన్ ని మెరుగుపరిచామని తెలిపారు.రానున్న రోజుల్లో కొత్తగా నగరంలో కలిసిన పరిసర ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెడతామని అన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, మున్సిపల్ చైర్మన్లు మున్సిపల్ కమిషనర్లు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

**సర్పంచుల సమస్యల పరిష్కారానికి హెల్ప్ డెస్క్**

గ్రామాల్లో సర్పంచులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న ఈ హెల్ప్ డేస్క్ నిర్వహణ కోసం హెల్ప్ లైన్ నెంబర్లను కేటాయించి సర్పంచులకు తెలియజేయాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సందర్శించి అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు.వాటిని పూర్తి చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం అన్ని గ్రామ పంచాయతీల జమా ఖర్చులను పర్యవేక్షించాలని, తద్వారా సిబ్బంది వేతనాలు, గ్రామపంచాయతీ విద్యుత్ బిల్లులు వంటివి సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.

# రియల్ పహిల్వాన్స్.. వాళ్లను బతిమాలాల్సి వచ్చింది



మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ రామ్ చరణ్ డిఫరెంట్ పాత్రల్లో అభిమానులను మెప్పించనున్నారు. ఉ?ప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఏ క్రీడ ఆడాలన్నా పెద్దినే అనే స్పోర్ట్స్ కాన్సెప్ట్ ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది. ఈ మూవీని స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెద్ది మూవీ ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబుతో రామ్ చరణ్ తన అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా రెజ్లర్లతో సీన్ల గురించి వివరించారు. ఇసుకలో, ఎండలో షూటింగ్ చాలా కష్టంగా అనిపించలేదా అని బుచ్చిబాబు.. చెర్రీని ప్రశ్నించారు. దీనికి రామ్ చరణ్ బదులిస్తూ నేనైతే చాలా బాగా ఎంజాయ్ చేశానని అన్నారు. కష్టమైన పనిని ఇష్టంగా చేస్తే ఎలాంటి అలసట రాదన్నారు. అయితే కుస్తీలో చేయి పట్టి అదురు రావడంతో మా పాపను కూడా ఎత్తుకోలేకపోయానని తెలిపారు. మీరు నిజమైన పహిల్వాన్లను పెట్టారని రామ్ చరణ్ అన్నారు. వాళ్లు నటించమంటే.. రియల్‌గా ఆడేస్తున్నారని రామ్ చరణ్ గుర్తు చేశారు. తర్వాత మళ్లీ సారీ చెబుతున్నారని తెలిపారు. ఎందుకంటే వాళ్లలో నిజమైన స్పోర్ట్స్ మ్యాన్ స్పిరిట్ అనేది వాళ్లలో ఉంటుందని చెర్రీ వివరించారు. యాక్టింగ్ చేయమంటే వారికి అది రాదని అన్నారు. కాగా.. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలో శృతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెప్పించనుంది.





# 'డ్రాగన్' మూవీ క్రేజీ అప్‌డేట్.. ఎన్టీఆర్ తమ్ముడిగా బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ గుప్తా!

జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ ఎపిక్ 'డ్రాగన్' సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఒక కీలకమైన పాత్ర కోసం మొదట మలయాళ స్టార్ హీరో టోవినో థామస్‌ను అనుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు చాలా ఎక్కువ రోజులు కాల్‌షీట్స్ కేటాయించాల్సి రావడం, దానివల్ల తన మిగతా మలయాళ ప్రాజెక్టులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో టోవినో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోగా.. అతడి పోషించే పాత్రలో బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ గుప్తా నటించినట్లు తెలుస్తుంది. 'జుబిలీ', 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' వంటి వెబ్ సిరీస్‌లతో మెప్పించిన సిద్ధాంత్ గుప్తా ఈ చిత్రంతోనే టాలీవుడ్‌లోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఈ చిత్రంలో సిద్ధాంత్ గుప్తా 'బాబీ సర్కార్' అనే పాత్రలో కనిపించబోతుండగా.. ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీకి 'వజీర్' (ముఖ్య సూత్రధారి)గా వ్యవహరించే ఈ క్యారెక్టర్, సినిమాలో ఎన్టీఆర్ పోషిస్తున్న 'లూగర్' అనే పాత్రకు సోదరుడిగా ఉంటుందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ అత్యంత క్రూరమైన స్మగ్లింగ్ సిండికేట్ అసోసియేట్ పాత్రలో కనిపించబోతున్నారు. అనిల్ కపూర్ రఘువీర్ రాథోడ్‌గా నటిస్తుండగా, రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. బిజు మీనన్, ఖుష్బూ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. భారీ అంచనాలున్న ఈ యాక్షన్ విజువల్ వండర్ జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.



# క్రైమ్ థ్రిల్లర్‌గా బాబీ డియోల్ 'బందర్'.. ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.



# ఇష్టం లేకున్నా ఆ సినిమాలో నటించా.. హీరో వేణు

1999లో స్వయం వరం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు తొట్టెంపూడి వేణు. మొదటి సినిమతోనే మంచి సాలిడ్ హిట్ అందుకున్నాడు. హీరో గానూ ఫుల్ మార్కులు కొట్టేశాడు. ఆ తర్వాత కూడా మనసుపడ్డాను కానీ, చిరునవ్వుతో, వీడెక్కడి మొగుడండి?, హనుమాన్ జంక్షన్, కళ్యాణ రాముడు, పెళ్ళాం ఊరెళితే, ఖుషీ ఖుషీగా, చెప్పవే చిరుగాలి, సదా మీ సేవలో, అల్లరే అల్లరి, బహుమతి, గోపి గోపిక గోదావరి ఇలా పలు హిట్ సినిమాల్లో నటించాడు వేణు. రాజేంద్రప్రసాద్ తరహాలోనే కామెడీ హీరోగా తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువయ్యాడు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే వెంకటేష్ చింతకాలయ రవి, ఎన్టీఆర్ దమ్ము లాంటి సినిమాల్లో సహాయక నటుడిగానూ మెప్పించాడు వేణు. అయితే 2013 తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైపోయాడు వేణు. చేసిన సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో కొద్దిగా గ్యాప్ తీసుకున్నాడు. అయితే 2022లో రామారావు ఆన్ డ్యూటీ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడీ ట్యాలెంటెడ్ హీరో. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆయన సీఐ మురళి అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించాడు. సినిమాలో వేణుకు స్క్రీన్ స్పేస్ బాగానే దక్కినప్పటికీ రిజల్ట్ మాత్రం దెబ్బేసింది. రామారావు ఆన్ డ్యూటీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో తన రీఎంట్రీ ఘనంగా ప్రారంభించాలనుకున్న వేణు బాగా నిరాశ చెందాడు. అయితే రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశాడు వేణు తొట్టెంపూడి. ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత తనను ఇబ్బంది పెట్టడం వల్లే తనకు ఇష్టం లేకపోయినా, మొహమాటానికి పోయి ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని షాకింగ్ విషయం బయట పెట్టాడు' నిజానికి నేను చాలా కాలం తర్వాత వెండితెరపైకి వస్తున్నప్పుడు చాలా బెటర్ క్యారెక్టర్‌తో రావాలని ప్లాన్ చేసుకున్నాను. కానీ రామారావు ఆన్ డ్యూటీ సినిమా దర్శకుడు, నిర్మాత నన్ను తీవ్రంగా పెట్టారు. నాకు ఆ పాత్ర చేయడం అస్సలు ఇష్టం లేదు. అయినా కేవలం మొహమాటానికి పోయి ఓకే అనాల్సి వచ్చింది. ఒక్కోసారి ఇండస్ట్రీలో ఇలాంటి మొహమాటాల వల్ల సినిమాలు చేయాల్సి వస్తుంది. మూవీ సక్సెస్ అయితే ఒకే. ఫలితం తేడా కొడితే కెరీర్ మళ్లీ వెనక్కి అడుగు వేస్తుంది' అని వేణు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



# 'పదేళ్లలో 55 ట్రాన్స్‌ఫర్స్'.. ఆసక్తిగా టీజర్

టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ రీ ఎంట్రీ ఇస్తోన్న లేటెస్ట్ మూవీ ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు. అప్పట్లో పెళ్లి, మనసిచ్చి చూడు లాంటి సూపర్ హిట్స్ అందుకున్న వడ్డే నవీన్ కొన్నేళ్ల తర్వాత కనుమరుగైపోయాడు. మళ్లీ గ్రాండ్‌గా రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దాదాపు పదేళ్ల విరామం హీరోగా మళ్లీ ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాకు కమల్‌తేజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో రాశీసింగ్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా రిలీజైన టీజర్ చూస్తుంటే ఓ కానిస్టేబుల్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరి మాట వినని రెబల్ కానిస్టేబుల్‌గా పాత్రలో వడ్డే నవీన్ కనిపించనున్నట్లు టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ మూవీ జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com